# వ్యతిరేకత

## (The Opposition)

**లూకా సువార్తలో**

పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులతో కలిసి యేసు సువార్త పరిచర్య అంతటా ఆయ నను వెంబడించినారు. క్రింది లేఖనాలు చూడండి. లూకా 5:21,33; 6:2,7; 7:30, 36 నుండి; 10:25 నుండి; 11:14 నుండి; 37,53; 12:1; 14:1; 15:2; 16:14; 17:20; 19:39.

యేసు పండుగలకు యెరూషలేము వెళ్ళినప్పుడు సద్దూకయ్యులను ఎదుర్కొన్నాడు. ప్రధాన యాజకుడు సద్దూకయ్యుడు. యోహాను 7:32; 11:47; 18:13

సద్దూకయ్యులు పునరుత్థానమును నమ్మరు, అయినప్పటికి, వారు ప్రధాన యాజకత్వ మును పొంది దశమ భాగాలు తీసికొంటున్నారు; వారు ప్రజలపై నియంత్రణ కోల్పోతు న్నందు వలన యేసును చంపజూచినారు. ఆయన చివరిగా వారిని ఎదుర్కొన్న సంద ర్భాలు చూడండి. లూకా 20:1, 27; 20:46; 22:1 నుండి.

పై వాటి నుండి కొన్ని గమనికలు:

12:1. పరిసయ్యుల వేషధారణ అను పులిసిన పిండిని గూర్చి జాగ్రత్త పడుడి. 20:46 చూడండి.

యేసు దేవదూషణ చేసినాడని, బెయెల్జెబూలు వలన దయ్యములను వెళ్ళగొట్టు చున్నాడని వారు నేరము మోపినారు. 5:21; 11:15 చూడండి.

6:2. పరిసయ్యులు, సబ్బాతును గూర్చి పాపులతో భౌతిక సంబంధములను గూర్చి తీవ్రముగా ఉంటారు. 15:2 చూడండి.

యేసు "తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి" అని చెప్పినాడు. యోహాను బాప్తిస్మమునకు వారు విధేయత చూపలేదు. 7:30

16:14. వారు ధనమును ప్రధాన పీఠములను ఆశించినారు. 14:1 ff చూడండి.

యేసు 11:37-52లో పరిసయ్యుల ధర్మశాస్త్రోపదేశకుల ఉద్దేశములు, ప్రవర్తన యొక్క తన దృక్పథమును జాగ్రత్తగా వివరించినాడు.

పరిసయ్యుల, ధర్మశాస్త్రోపదేశకుల ఉద్దేశములను, ప్రవర్తనను గూర్చి యేసు తన దృక్పథమును జాగ్రత్తగా వివరించినాడు. పరిసయ్యులు అసూయపరులు. స్వనీతిపరుల విశిష్ట లక్షణమిది. 11:53, 54 చూడండి.

**అపొస్తలుల కార్యములు**

యేసు రాజైయున్నప్పుడు, "వెదకిరక్షించు" తన వ్యూహమును కొనసాగించినాడు. లూకా 19:10

యెరూషలేములో పెంతెకొస్తు ఉత్సవమునకు వచ్చిన యూదుల గుంపుతో ఆయన ప్రారంభించినాడు. అపొ. కార్య. 2:1-13

అపొస్తలుల కార్యములు 1 నుండి 6 అధ్యాయములలో యెరూషలేములోని యేసు సువార్త ప్రణాళికను లూకా తెలియపరచినాడు.

దయచేసి ఈ విషయాలు గమనించండి:

పెంతెకొస్తు పండుగ చేసికొనుటకు వచ్చిన యూదులు మెస్సియా (క్రీస్తు) కొరకు వెదకుచున్నారు. నజరేయుడైన యేసే మెస్సియా. 4:10

"దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి." 2:23 అని పేతురు చెప్పినాడు. 3:13-15 చూడండి.

దుష్టులైన కొంతమంది రోమా అన్యులు.

"సహోదరులారా, మీరును మీ అధికారులును తెలియక జేసితిరని నాకు తెలియును" 3:17 అని పేతురు చెప్పినాడు.

**యేసును సిలువకు మేకులతో కొట్టమని పిలాతును అడిగిన యూదులే, యెరూష లేములో యేసు సువార్త కూడిక"కు వ్యతిరేకులు.** 4:5-7; 5:27-34 చూడండి.

గమలీయేలను పరిసయ్యుని, ఆయన శిషులలో ఒకడైన సౌలు అను యువకుని పరిచయమును గమనించండి. 5:34; 7:58; 22:3-5

మహాసభ (సద్దూకయ్యులు, పరిసయ్యులు) తరువాత ప్రధాయాజకుడు (సద్దూక య్యుడు) స్తెఫనును చంపినాడు, పరిసయ్యులు సంఘమును బహుగా హింసిం చుట ప్రారంభించినారు.

సౌలు తిరుగుబాటు నాయకుడు. 8:1-3; 23:6

సౌలు/ పౌలును చంపుటకు యెరూషలేములోని యూదా నాయకులు నిరంతరం ప్రయత్నించినారు. 9:23-30; 21:10-25:9 చూడండి.

రాజైన హేరోదు అగ్రిప్ప! అపొస్తలుడైన యాకోబును చంపించి, అది యూదులకు ఇష్టమైన కార్యమని తెలిసికొని పేతురును కూడ చంప ప్రయత్నించినాడు. కాబట్టి, యూదులు, అన్యులిరువరికి యేసు సువారీకరణకు వ్యతిరేకముగా యూదులతో రోమీయులు కలిసినారు.

12:1-11

అన్యులైన కొర్నేలీ ఇంటి వారికి పేతురు సువార్త బోధించినప్పుడు, యెరూషలేములోని సంఘమునందు “పరిసయ్యుల పులిపిండి” అను మొదటి సూచన కనిపించి యుండచ్చును. 11:2; 21:20, 21; 15:5 చూడండి మరియు లూకా 12:1 చూడండి.

పిసిదియలోని అంతియొకయ, ఈకొనియ, లుస్త్రలో పౌలు, బర్నబాలు ఆసక్తిగల పరిసయ్యులను ఎదుర్కొని యుండవచ్చును. 13:44,45; 14:2-4,19

9:16లోని యేసు ప్రకటనను నెరవేర్చుటకు ఇంతకు ముందున్న పౌలు సహవాసులు పనిజేసినారు మరియు “అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను” అను ముగింపునకు పౌలును తీసికొనివచ్చినారు. 14:22. 15:24-27 చూడండి.

థెస్సలొనీక, బెరయ, కొరింథు మరియు ఎఫెసు: ఈ స్థలములలో ఉన్న ఆసక్తిగల యూదులతో అధిక శ్రమలు. 17:5,13; 18:6,15; 19:9. యేసును వెదకిన పరిసయ్యుల లక్షణములే ఈ యూదులు కలిగియున్నారు.

**పరిశుద్ధుల కొరకు పోగుచేసిన చందా తీసుకొని పౌలు వచ్చినప్పుడు యెరూషలేములోని పరిస్థితి.** “సహోదరుడా, యూదులలో విశ్వాసులైన వారు ఎన్ని వేలమందియున్నారో చూచుచున్నావు గదా? వారందరూ ధర్మశాస్త్రమందు ఆసక్తి గలవారు.” 21:20

స్తెఫను హతసాక్షి గావింపబడినప్పుడు లూకా మొదట పరిచయము చేసినచోటే, అదే మహాసభ ముందు పౌలు నిలువబడియున్నాడు, అయితే ఇతడు అటు పక్కన నిలువబడియున్నాడు. 22:30; 24:1; 25:8

**పత్రికలు**

“ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను?” గలతీ. 3:1

ఇది పరిసయ్యుల వ్యూహముగా కనిపిస్తుంది.

(వారు అనుకొన్న బాధితులలో ప్రవేశించి వారిని విడదీయుట వారి వ్యూహము)

యేసు భూమిపై ఉన్నప్పుడు పరిసయ్యులు తమ్మును తాము కాపాడుకొనేలా చేసి నాడు. లూకా 14:1-4 చూడండి.

కొందరు యూదులు “సత్యమునకు విధేయులు కాకుండ సంఘమును అడ్డగించి నారు.” గలతీ. 5:7

“ఆత్మను మీకు అనుగ్రహించి, మీలో అద్భుతములు చేయించువాడు ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలననా లేక విశ్వాసముతో వినుట వలననా చేయించుచున్నాడు?” గలతీ 3:5 అని పౌలు అడిగినాడు.

“చూడుడి; మీరు సున్నతి పొందిన యెడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను.” గలతీ. 5:2. 5:12; 6:12,13 కూడా చూడుడి.

“అవును సహోదరులారా, మీరు యూదులలో క్రీస్తు యేసునందున్న దేవుని సంఘములను పోలి నడుచుకొనిన వారైతిరి. వారు యూదుల వలన అనుభవించి నట్టి శ్రమలే మీరును మీ సొంత దేశస్థుల వలన అనుభవించితిరి.” 1 థెస్స. 2:14

“ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు.” 2 కొరింథీ. 11:13

యేసు నిర్మించిన సంఘములో అందరూ ఒకేస్థాయి కలిగిఉంటారు. అందరూ నీతి మంతులుగా తీర్చబడిన పాపులు. రోమా 5:18

“ఈ మర్మమేదనగా అన్యజనులు, సువార్త వలన క్రీస్తు యేసునందు, యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారునై యున్నారనునదియే.” ఎఫెసీ. 3:6

“కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండుడి, దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా ఉండుడి, ఈ ఛేదన నాచరించువారి విషయమై జాగ్రత్తగా ఉండుడి.” ఫిలిప్పీ. 3:2

“కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయే గాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది.” కొలొస్స. 2:16, 17. 2:11,13, 21 చూడండి.

“తాము చెప్పువాటినైనను, నిశ్చయమైనట్టు రూఢిగా పలుకువాటినైనను గ్రహింపక పోయినను ధర్మశాస్త్రోపదేశకులైయుండగోరి... ధర్మశాస్త్రము ధర్మవిరోధులకు... నియమింపబడినది... ధర్మాశాస్త్రము మేలైనదని మనమెరుగుదుము.” 1 తిమోతి 1:7-11

“ఈ హేతువుచేత వారు యూదుల కల్పనా కథలను, సత్యము నుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, విశ్వాస విషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము.” తీతు 1:10-16

“నానావిధములైన అన్యబోధలచేత త్రిప్పబడకుడి. భోజన పదార్థములను బట్టి కాక, కృపను బట్టియే హృదయమును స్థిరపరచుకొనుట మంచిది; భోజనములనుబట్టి ప్రవర్తించిన వారికి ఏమియు ప్రయోజనము కలుగలేదు. మనకొక బలిపీఠమున్నది; దాని సంబంధమైన వాటిని తినుటకు గుడారములో సేవచేయువారికి అధికారము లేదు.” హెబ్రీ. 13:9,10

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఒక వృత్తాంతమును ఎలా చదువవలెనో, **దయచేసి పాఠమును పునఃపరిశీలించండి;** మొదటి భాగము, మూడవ పాఠము. కథానాయకుడు, విరోధి లేకుండ ఒక కథ ఉండదు. లూకా రెండు రచనలు, ఆ పాత్రలను నెరవేర్చుటకు శక్తివంతమైన ఇద్దరు వ్యక్తులను కలిగి ఉన్నవి. దేవుని రాజ్యములో మనము యేసుక్రీస్తును కలిగి యున్నాము, లోక రాజ్యములో సాతానుడున్నాడు. అపొస్తలుల కార్యములలో లూకా వృత్తాంతమునందు ఈ ఇద్దరు నాయకులు వారి ఉద్దేశము నెరవేర్చుకొనుటకు ప్రజలను ఉపయోగించుకొనియున్నారు. కథను మనము ఆనందించుట కొరకు ఎవరు ఎవరిని సేవిస్తున్నారో మనము స్పష్టముగా గుర్తించవలసిన అవసరం ఉన్నది.

**ఎ. లూకా సువార్త**

1. యేసు భూమిమీద ఉన్నప్పుడు, ఆయన పరిచర్యలో ప్రధాన వ్యతిరేకి ఎవరు?
2. యేసు, లూకా 11:37-54లో వారిని మన కొరకు వివరించినాడు. దయచేసి ఈ వాక్యమును చదివి యేసు వ్యతిరేకుల ఉద్దేశములను గూర్చి ఒకసారాంశం పేరాగ్రాఫ్ వ్రాయండి.
3. దయచేసి లూకా 7:29,30 చదవండి. పరిసయ్యులు తిరస్కరించినదేమిటి? వారి పతనానికి ఇది మొదటి మెట్టు ఎలా అయింది?
4. ఏ విధముగా వారు “అతివాదులయ్యారు?”
5. ఇశ్రాయేలీయులలో సద్దూకయ్యులు కలిగి ఉన్న అధికార స్థాయి ఏమిటి?
6. యేసు సువార్తీకరణ పరిచర్య తరువాతి భాగములో వారు సాతానుకు ఎలా సేవ చేసినారు?

**బి. అపొస్తలుల కార్యములలో యేసు వ్యతిరేకులు**

1. సాతాను దళము దేవుడు ఏర్పాటు చేసిన ఉద్దేశమునకు అజాగ్రత్తగా ఎలా సేవ జేసినారు?
2. యేసు రాజైన తరువాత, ఆయన మొదటి గొప్ప సువార్త ప్రయత్నాలను వ్యతిరేకించునట్లు పరిసయ్యులు, సద్దూకయ్యుల సభ్యులను సాతాను ఎలా వాడుకొన్నాడు?
3. ఏదో ఒక సమయములో పన్నాలుగు మంది అపొస్తలులలో ఇద్దరు యేసు వ్యతిరేకుల కొరకు ఎలా పని చేసినారు?
4. అతడు వారి గుంపులో ఉన్నప్పుడు అదే ఆసక్తితో కథానాయకుడు మరియు విరోధితో కలిసి పనిచేసిన వ్యక్తి పేరేమి?తన పాత సహచరుల ద్వారా వేటా బడిన వేటగాడు ఎవరు?
5. అన్యులు క్రీస్తులోనికి తీసుకొని రాబడినప్పుడు, యెరూషలేము సభలో పరిసయ్యుల స్థితి ఏమిటి?
6. పౌలు బర్నబాలు ఆసియాలో యేసు సువార్తీకరణ ప్రయాణం కొనసాగిస్తూ ఉండగా, మన తరువాత పాఠములో మనము వారితో ప్రయాణించుదుము. వారెక్కడ సమాజ మందిరములు కనుగొంటె అక్కడ మొదట యూదుల యొద్దకు వెళుతుండగా వారెదుర్కొనిన సంగతులను దయచేసి మరల చూడండి. పరిసయ్యులతో యేసు సారాంశ వివరణవలెనే బోధించిన వారి బోధలను ఎదిరించిన యూదుల వైఖరులు కొన్నిటిని వ్రాయుము.

**సి. బాల్యదశలో ఉన్న సంఘములపై పరిసయ్యుల దాడి.**

1. గలతీయలో సంఘముల బయటినుండి లేక లోపల నుండి శ్రమపెట్టు యూదులు వ్యతిరేకుల కొరకు పనిచేసినారా?
2. గలతీయలో వ్యతిరేకుల “సమయానుకూలత” ఏమిటి?
3. థెస్సలొనీకయులకు వ్రాసిన పౌలు పత్రికల నుండి ఇశ్రాయేలీయులులో క్రైస్తవులను హింసించినవారు ఎవరు?
4. కొరింథులో సంఘమును కలత పెట్టుటకు పరిసయ్యులతో కలిసి సాతాను ఉపయోగించిన పద్ధతిని వివరించుము.
5. ఖైదులో ఉండి ఫిలిప్పీ సంఘమునకు పౌలు వ్రాసిన పత్రికలో యూదా వ్యతిరేకులతో అతడు చాలా కఠినంగా ఉన్నాడు. కొందరు యూదులను గూర్చి సంఘమునకు ఇచ్చిన అతని హెచ్చరికను బలపరచుటకు అతడు ఉపయోగించిన జంతువు ఏది?